అమ్మ DAILY
మంగళవారం
30. 04. 2024
హైదరాబాద్
www. AMMADAILY.COM

ELECTION SPECIAL

దూసుకుపోతున్న 'నామా'

ఆటో డ్రైవర్ల సమస్యలపై ఆరా
కేసీఆర్ పాలనలో ఎట్లుండే.. ఇప్పుడెట్లుంది
కేంద్రంతో కొట్లాడి అభివృద్ధి చేశా
బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

అమ్మన్యూస్ ప్రతినిధి, ఖమ్మం : ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఆటోవాలాగా మారారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్‌లో ప్రయాణీకులను, ఆటో డ్రైవర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. పిలిస్తే పలుకుతానని.. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. అండగా ఉండి ఆదుకుంటాని, మీ వాడిని మీలో ఒకడినన్నారు. తనను ఆశీర్వదించండటూ నామ వారితో మమేకమయ్యారు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్‌కు వెళ్లాలని, కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆటో డ్రైవర్ల సమస్యలపై ఆరా..

ఈ సందర్భంగా నామ స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యారు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామ నాగేశ్వరరావుకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామాతో అవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు తమ సమస్యలను నామకు వివరించారు. కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేదని, ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మం, గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపి సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

ప్రతి రోజు చేరికల వెల్లువ
కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు
ఎన్నికలేవైనా గెలుపే లక్ష్యం
కేఎస్ఆర్ నేతృత్వంలో సైన్యంలా కదులుతున్న శ్రేణులు
నాయకులు కార్యకర్తలకు అండగా కంది
కాంగ్రెస్ లో మునుపెన్నడూ లేనంత ఉత్సాహం

అమ్మన్యూస్ ప్రతినిధి, ఆదిలాబాద్ : ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి దురదృష్టవశాత్తు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చవిచూసినా జనంలో మాత్రం ఆయనకు ఆదరణ తగ్గలేదు. ఎక్కడికెళ్లినా జైకొట్టే జనం ఆయన వెంట ఉన్నారు. కొత్తవారు మేము సైతం మీ వెంటే అంటూ ఆయన సమక్షంలో చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇలా కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ నిత్యం చేరికలతో ,పార్టీ నాయకులు కార్యకర్తలు ,అభిమానులతో సందడిగా మారుతుంది.

క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ దండు

సోమవారం సాయంత్రం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం అభిమానులతో కిక్కిరిసి పోయింది. క్రాంతి కార్య హమాలీ లేబర్ కాంట్రాక్టు కో సొసైటీ లిమిటెడ్ సభ్యులు జిల్లా గౌరవాధ్యక్షులు షాజాద్ హుస్సేన్,ఆడే విట్టల్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా ప్రెసిడెంట్ శాలిక్ రావు ,జనరల్ సెక్రటరీ అఫ్రోజ్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ షేక్ రసూల్ తో పాటు పెద్ద సంఖ్యలో సొసైటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలాగే నలగంటి నవీన్ ఆధ్వర్యంలో 30వ వార్డు ఖానాపూర్ కాలనీ నుండి యువకులు , 35వ వార్డ్ కౌన్సిలర్ జాఫర్ అహ్మద్ ఆధ్వర్యంలో శాంతినగర్ కాలనీ వాసులు , టీచర్స్ కాలనీ వాసులు కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



లీలానగర్ కాంగ్రెస్ మయం

ప్రజాసేవాభవన్ లో చేరికల అనంతరం 15 వ వార్డు నుండి మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో లీలానగర్ లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కాగ్రెస్ శ్రేణులు ,కాలనీ వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.తర్వాత కాలనీవాసులు భారీ సంఖ్యలో కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కంది అన్న ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నందుకు హర్షం వ్యక్తం చేసారు. ఆయన నాయకత్వంలో పని చేసి పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ ను గెలిపించడమే కాక రానున్న అన్ని ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మోగించేలా కృషి చేస్తామన్నారు.

కాంగ్రెస్ విజయమే మనందరి లక్ష్యం : కంది శ్రీనివాస రెడ్డి

లీలా నగర్ లో పెద్ద సంఖ్యలో చేరిన కాలనీ వాసులకు కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ కాలనీలో దాదాపు 100కు పైగా మంది పార్టీలో చేరడాన్ని హర్షిస్తున్నానన్నారు.బీజేపీ అధికారంలోకొస్తే రిజర్వేషన్లు తీసేస్తామంటోంది. మరి అలాంటి పార్టీకి ఓటేయకుండా గట్టి గా బుద్ధి చెప్పలని అన్నారు.మనకు ఇండ్లిచ్చింది,జాగాలిచ్చింది కాంగ్రెస్ పార్టీ అలాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల సంక్షేమం కోసం కృసి చేస్తుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. మీరందరు నన్ను గెలిపించాలనుకున్నారు కాని కొన్ని శక్తుల వల్ల గెలవలేకపోయాయనని అన్నారు. కాని తనమీద నమ్మకంతో ఓట్లేసిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక ముందు జరగబోయే ఎన్నికలలో అందరు కాంగ్రెస్ పార్టీనే ఆదరించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ విజయమే మనందరి లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి – వెంకట్ రెడ్డి,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ,డి.శ్రీలేఖ ఆదివాసీ, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, దర్శనాల లక్ష్మణ్,జాఫర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ అన్నపూర్ణ,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, నాయకులు కిజర్ పాషా,యెల్టీ భోజా రెడ్డి,ఖయ్యుమ్,రాజ్ మొహమ్మద్, నిమ్మల ప్రభాకర్,భరత్ శ్రవణ్ నాయక్,అతిక్ ఉర్ రెహమాన్,ప్రేమిల,కయ్యుమ్ రజా,షాదబ్,అఖిబ్,కాలనీ వాసులు ఫయాజ్ ఖాన్,ఫిర్దోస్ ఖాన్, బబ్లు, నదీమ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.